చెన్నైలో తెలుగు భవనం నిర్మాణంపై చర్చించాలి

డిప్యూటీ సీఎంకు తెలుగు పీపుల్ ఫౌండేషన్ ప్రతినిధులు వినతి

అమరావతి,ఆంధ్రప్రభ: ఏపీ ప్రభుత్వం తెలుగు భవనం నిర్మాణంపై చర్చించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను తమిళనాడు తెలుగు పీపుల్ ఫౌండేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గురువారం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమిళనాడులో చెన్నై, కోయంబత్తూరు, కాంచి, మధురై, వెంగల్పట్, మధురై, తిరువళూరు, తిరుత్తణి ప్రాంతాల్లో తెలుగువారు అధికంగా ఉన్నారని, వివిధ రంగాల్లో స్థిరపడ్డారని వివరించారు. చెన్నైలో తెలుగు భవనం నిర్మాణం చేపట్టాల్సి ఉండగా జయలలిత నిర్మాణానికి అంగీకారం తెలిపారని, కాలక్రమంలో ఆ ప్రాజెక్ట్ ముందుకు వెళ్లలేదని తెలిపారు. తమ ఫౌండేషన్ తరఫున చేస్తున్న సామాజిక సేవలను, తెలుగు భాష, సంస్కృతుల కోసం చేస్తున్న కృషిని వివరించారు. వారి సేవలను పవన్ కల్యాణ్ అభినందించారు. ఈ భేటీలో ఫౌండేషన్ ప్రతినిధులు దేవరకొండ రాజు, కె.శ్రీనివాసరావు, ఎ.ఎం.మనోజ్, ప్రియా శ్రీధర్, వి.రఘునాథ్ పాల్గొన్నారు.

వైసీపీ నేతకు జగన్ పరామర్శ

దాడిలో గాయపడిన లక్ష్మారెడ్డికి ఫోన్

అమరావతి,ఆంధ్రప్రభ: పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం జాలకట్ల గ్రామంలో అధికార పార్టీ సానుభూతిపరుల దాడిలో గాయపడిన నర్రెడ్డి లక్ష్మారెడ్డిని వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఫోన్‌లో పరామర్శించారు. దాడికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్న వైయస్‌జగన్, లక్ష్మారెడ్డికి వైసీపీ అండగా ఉంటుందని భరోసానిస్తూనే, పిడుగురాళ్ళలోని పల్నాడు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మారెడ్డి ఆరోగ్య పరిస్థితిపై డా. చింతలపూడి ఆశోక్ కుమార్‌తో మాట్లాడిన వైయస్ జగన్, బాధితుడికి అవసరమైన అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని సూచించారు.

సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా

వైసీపీ ప్రత్యేక బృందాలు

అమరావతి,ఆంధ్రప్రభ: అక్రమ నిర్బంధాలు, అరెస్టులకు గురవుతున్న సోషల్ మీడియా కార్యకర్తలకు మరింత అండగా ఉండేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ తరఫున ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం పేర్కొంది. గురువారం రాత్రి ఒక ప్రకటనలో అక్రమ నిర్బంధాలకు గురవుతున్న సోషల్ మీడియా కార్యకర్తలకు న్యాయ సహాయం కల్పించడంతో పాటు, వారికి భరోసా నివ్వడం, వారిని పరామర్శిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంచడం కోసం పార్టీ బృందాలు పని చేస్తాయని తెలిపింది. ఆయా జిల్లాల్లో పార్టీ నేతలు, సంబంధిత నాయకులు, లీగల్‌సెల్ ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ పార్టీ బృందాలు సహకారం అందిస్తాయని వివరించింది.

జిల్లాల వారీగా పార్టీ బృందాలు

శ్రీకాకుళం	- సీదిరి అప్పలరాజు, శ్యామ్‌ప్రసాద్
విజయనగరం	- బెల్లాని చంద్రశేఖర్, జగీరావు
విశాఖపట్నం	- భాగ్యలక్ష్మి, కెకె రాజు
తూర్పు గోదావరి	- జక్కంపూడి రాజా, వంగా గీత
పశ్చిమ గోదావరి	- కె.సుధీర్‌కుమార్ యాదవ్, జయప్రకాష్ (జేడీ)
కృష్ణా	- మొండితోక అరుణ్ (ఎమ్మెల్సీ), దేవభక్తుని చక్రవర్తి
గుంటూరు	- విడదల రజని, డైమండ్ బాబు
ప్రకాశం	- టీజీభరత్ సుధాకర్‌బాబు, వెంకటరమణమణారెడ్డి
నెల్లూరు	- రామిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పి.చంద్రశేఖర్‌రెడ్డి (ఎమ్మెల్సీ)
చిత్తూరు	- గురుమూర్తి (ఎంపీ), దెబిరెడ్డి మోహిత్‌రెడ్డి
అనంతపురం	- కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, రమేష్‌గౌడ్
కడప	- సురేష్‌బాబు, రమేష్‌యాదవ్
కర్నూలు	- హఫీజ్‌ఖాన్, సురేందర్‌రెడ్డి (ఆలూరు)

వాలంటీర్ల సమస్యపై అసెంబ్లీలో చర్చించాలి

వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఈశ్వరయ్య

అమరావతి,ఆంధ్రప్రభ: అసెంబ్లీ సమావేశాల్లో వాలంటీర్ల సమస్యపై చర్చించి వారికి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ వాలంటీర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.ఈశ్వరయ్య, ఏపీఎపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ దాసరి భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో వాలంటీర్ల వ్యవస్థ గురించి ప్రస్తావించకపోవడం కోసేసి యనున్నారు. చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ప్రకారం 2,60,000 మంది వాలంటీర్లకు న్యాయం చేస్తూ అసెంబ్లీలో చర్చించాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లతో రాజీనామా చేసిన వాలంటీర్లను మానవతా దృక్పథంతో వారిని కొనసాగించాలని, ఎన్నికల హామీలను చంద్రబాబు నిలబెట్టుకోవాలని కోరారు. వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు విజ్ఞాపన పత్రాలతో పాటు మెయిల్స్ పంపుతామన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ, మత,

శుభకార్యాలకు అనుమతి లేదు

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో రాజకీయ పార్టీల, మత సంబంధమైన, వివాహ, శుభ, అశుభ కార్యక్రమాలకు అనుమతిని నిరాకరిస్తూ పాఠశాల విద్య డైరెక్టర్ వి. విజయరామ రాజు ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలు తెరిచిన తరువాత గాని, తెరవక ముందుగాని, సెలవుల రోజుల్లో గాని ఆయా కార్యక్రమాలు నిర్వహించిన యెడల శిక్షమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు ఆర్‌జేడీ, డీఈవోలను ఆదేశించారు. ఎవరైన ఉత్తర్వులను ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే సంబంధిత అధికారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని డైరెక్టర్ విజయరామరాజు హెచ్చరించారు.

స్పీడంచుకున్న నామినేటెడ్ పదవుల భర్తీ

అమరావతి,ఆంధ్రప్రభ: రాష్ట్రం నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ వేగం పుంజుకుంది. గడిచిన మూడు రోజులుగా వివిధ కార్పొరేషన్ లలో 210 మంది డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం అధికారిక ప్రకటనను విడుదల చేసింది.ఇటీవలే ఆంధ్రప్రదేశ్ లో వివిధ కార్పొరేషన్లకు వైస్సార్సీపీ, జైస్ డైరెక్టర్లను నియమించిన ప్రభుత్వం ఇప్పుడు డైరెక్టర్ల నియామకంలో వేగం పెంచింది.తాజాగా గురువారం మరో నాలుగు కార్పొరేషన్ లకు 60 మంది డైరెక్టర్లను నియమించింది.ఎక్సిక్యూటివ్ కార్పొరేషన్ 15 మంది కొన్నిచ మొత్తం నాలుగు కార్పొరేషన్ లకు 60 మంది డైరెక్టర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.బోయ, తూర్పు కాపు, క్షత్రియ,మాదిగ కార్పొరేషన్ లకు డైరెక్టర్లను నియమించింది. ప్రతీ కార్పొరేషన్ జనరేన రెండు, టీడీపీ కీ ఒక పదవిని కేటాయించారు

డిసెంబర్ నుంచి కొత్త పెన్షన్లకు దరఖాస్తుల స్వీకరణ

• గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్

అమరావతి,ఆంధ్రప్రభ: నూతన పెన్షన్లకోసం అర్హులైనవారు డిసెంబరు మొదటి వారం నుంచి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గురువారం సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో గ్రామీణ పేదరికనిర్మూలన సంస్థ, వైద్య ఆరోగ్యశాఖ, ఏపీ ఆన్‌లైన్, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ పెన్షన్ పంపిణీ సమయంలో పెన్షన్‌దారులు గ్రామంలో ఒకటి, రెండు నెలలు లేకపోయినా తదుపరి నెలలో ఆ మొత్తాన్ని కలిపి ఇవ్వాలని సూచించారు. వరుసగా మూడు నెలల పాటు గ్రామంలో అందుబాటు లేకపోతే వారిని శాశ్వత చలుపదారులుగా గుర్తించి పెన్షన్ తాత్కాలికంగా నిలిపివేస్తామని, తర్వాత కాలంలో వారు మళ్లీ దరఖాస్తు చేసుకున్న వెంటనే వారికి తిరిగి పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఆనారోగ్య కారణాలతో పూర్తిగా మంచానికే రిమా పిలోవైరు కు పరిమితమైన వారు పొందే పెన్షన్లు, దివ్యాంగులు పెన్షన్లను అనేకమంది అనర్హులు తీసుకుంటున్నారన్న ఫిర్యాదులు వస్తున్నాయని వాటన్నింటిని పునఃసమీక్షించి, సంబంధిత శాఖ అధికారులతో విచారణ చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు ఈ సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, సెర్ప్ సీఈవో దీపాంధ్యన్, వైద్య ఆరోగ్యశాఖ, గ్రామ,వార్డు సచివాలయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత పెంపునకు సహకరిస్తాం

అధ్యాపకుల వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ

అమరావతి,ఆంధ్రప్రభ: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలంటేచదువు నారాయణ విద్యాసంస్థలు నుంచి పూర్తి సహకారముంటిస్తామని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్‌కూడా నారాయణ గ్రూప్ నుంచి అందిస్తామని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు మంత్రి నారాయణ ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని మేనేట్ స్టైల్లా కాలేజీలోని ఆడిటోరియంలో ఇంటర్ బోర్డు నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ పాల్గొని, అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు రీజనల్ జాయింట్ డైరెక్టర్లు, ఆర్‌ఎవోలు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, ఐదు రీజనల్ సెంటర్లలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎలా దరిచేరాలి, ర్యాంకులు సాధనకు ప్రణాళికలు ఎలా ఉండాలి, పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థులన్నీ వైపుణ్యాలను ఎలా పెంపొందించాలనే అంశాలపై మంత్రి నారాయణ అధ్యాపకులకు సూచనలు చేశారు. గతేడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్న మంత్రి, మార్కులు తగ్గడానికి గల కారణాలేంటని ఆరా తీసారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగ తులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ ఏడాది ఈఏసీఎట్ రాసే విద్యార్థులుకు నారాయణ విద్యాసంస్థల నుంచి కోచింగ్ మెటీరియల్ అందిస్తామని చెప్పారు. సృతహాగా లెక్కల అధ్యాపకుడు అయిన మంత్రి, విద్యార్థులకు లెక్కలు ఎలా బోధించాలనే దానిపై వర్క్‌షాప్‌కు హాజరైన అధ్యాపకులకు ఉదాహరణలతో వివరించారు..

ఆర్యవైశ్యుల అభివృద్ధే మా ధ్యేయం

రాష్ట్ర టీడీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

అమరావతి,ఆంధ్రప్రభ: ఆర్యవైశ్యుల అభివృద్ధి సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని రాష్ట్ర టీడీ, తెడబ్లూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్, డవలప్ మెంట్ కార్పొరేషన్ వైర్మన్ దూండి రాజేశ్ గురువారం తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ వైర్మన్ గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్‌ను మంత్రి సవిత అభినందించారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో తొలిసారిగా ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను చంద్రబాబు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. 2014-19 మధ్య ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.108కోట్ల మేర నిధులు కేటాయించారన్నారు. ప్రస్తుత బడ్జెట్ లోనూ రూ.168 కోట్లు కేటాయించారన్నారు. ప్రభుత్వం అందజేసే పథకాలకు క్షేత్రస్థాయిలో కీలకపాత్ర పోషించేలా దూండి రాజేశ్ కు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈకార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీవారి సేవలో అరవింద్ కేజ్రీవాల్



తిరుమల, ఆంధ్రప్రభ ప్రతినిధి: తిరుమల శ్రీవేంకటేశ్వర దేవస్థానమి ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ దర్శించుకున్నారు. ఆయన గురువారం ఉదయం విఐపి విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలసి శ్రీవారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. కేజ్రీవాల్ ఆప్ పార్టీ స్థాపించి, సీఎం అయ్యాక మొదటిసారి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

విశాఖలో ప్రేమోన్మాది ఘాతుకం

ప్రాణాపాయ పరిస్థితుల్లో యువతి

విశాఖపట్నం,ఆంధ్రప్రభ: విశాఖలో ప్రేమోన్మాది రెచ్చిపోయాడు. ఓ యువతి పై విచక్షణంగా దాడి చేసి ఆమెను తీవ్రంగా గాయపరిచాడు. ప్రాణా పాయ పరిస్థితుల్లో ఉన్న ఆమెను అత్యవసర చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. విశాఖలోని గాజువాక పెద గంట్యాడ బాల రెడువ ద్గర క ఘటన చోటుచేసుకుంది. ప్రేమించలేదనే నెపంతో ఓ యువతి పై ప్రేమోన్మాది తన దాడి చేసాడు. జమ్మూ కాశ్మీర్ కు చెందిన నిరక్ శర్మ గత కొంత కాలంగా ఓ యువతిని ప్రేమ పేరుతో వేధింపులకు గురి చేస్తూ ఉండే వాడు.ఆమె వెంట గత కొన్ని నెలలుగా తిరుగుతూ ప్రతీ రోజు ప్రేమ పేరుతో వేధించేవాడు. ఆమె అతనిని పట్టించుకోకపోవడంతో నీరక్ శర్మ ఆమెపై కక్ష గట్టాడు. ఆ కోపంతో గురువారం ఆ యువతి ఇంటికి వెళ్లి ఆమె తలపై ఇనుప రాడుతో దాడి చేసాడు. ఈ దాడిలో ఆమె తీవ్రంగా గాయపడింది. వెంటనే స్థానికులుసహాయంతో బాధితురాలిని చికిత్స కోసం అనుపత్రికి తరలిం చారు.తలపై బలమైన గాయాలు కావడంతో వైద్యులు 30 కుట్లు వేశారు. ఆమె ఆరోగ్య పరిస్థితి పై బంధువులు ఆందోళన చెందుతున్నారు. యువతి పోటోలను మార్ఫింగ్ చేసి వాటిని అళ్లీల చిత్రాలుగా మార్చి ఆమె పరువుకు పాల్పడ్డాడు ఉండేవాడు. అంతటితో ఆగకుండా ఆమె కుటుంబ సభ్యులకు కూడా ఆ పోటోలను పంపించే వాడు.దీంతో ఆమె కుటుంబ సభ్యులు పలుమార్లు పోలీసులకు ఫిర్యాదు చేసారు. దీంతో పోలీసులు నిందుతుని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నారు. ప్రేమ పేరుతో వేధిస్తూ తమ కుమార్తె పై భౌతిక దాడికి పాల్పడిన నిందితుడి కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తండ్రి కోరుతున్నారు.

శ్రీవారికి రూ.2కోట్లు విలువ చేసే ఆభరణాలు విరాళం

తిరుమల, ఆంధ్రప్రభ ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమైన తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి గురువారం రూ.2 కోట్లు విలువ చేసే బంగారు ఆభరణాలు విరాళంగా అందాయి. ఈ మేరకు బెంగళూరుకు చెందిన దాత తేజస్వీ మొత్తం నాలుగు వైజయంతి హారాలను తయారు చేయించారు. శ్రీవారి నామాల్తో ఏంతో విశేషంగా వైజయంతి మాల గోవిందా అని పిలుస్తారు. దాత నాలుగు వైజయంతి హారాలను తయారు చేయించారు. వీటి విలువ సుమారు రూ.2 కోట్లు ఉంటుందని తెలిపారు. తిరుమలలో ఉత్సవమూర్తిగా పూజలందుకుంటున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమల యప్పస్వామివారి ఉత్సవ మూర్తులకు ఈ హారాలను సమర్పించ కారు. దాసరియుగంలో శ్రీకృష్ణ అవతారంలో స్వామివారు అత్యంత ఇష్టంగా వైజయంతి మాల ను ధరించారని తెలిపారు. తిరుమలలో ఉత్సవమూర్తి అయిన శ్రీమల యప్పస్వామివారికి వైజయంతి మాల టిటిడి వద్ద లేదని తెలుసుకుని ప్రత్యేకంగా తెప్పించిన నీలం, వజ్రం, జైదూర్యం, కెంపు, స్వచ్ఛమైన బంగారంతో వైజయంతి మాల తయారు చేయించినట్లు దాత తెలిపారు. వీటిని టీటీడీ డైరెక్టర్ ఎఐఆర్.నాయుడుకు అందచేశారు.

ఆంధ్రా లూసిఫర్ ఎవరు?

టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

అమరావతి,ఆంధ్రప్రభ: సోదర సర్మిల తన్నిన సాతాను ముఖా సోషల్ మీడియాలో అసభ్యకర పోస్ట్‌లు పెడుతోందని చెబుతున్నారని, ఆ సాతాను ముఖాకు మీరే కథానాయకుడు అని మాజీ సీఎం జగన్ పై టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. సాతాను నాయకుడైన మిమ్మల్ని ఆంధ్రా లూసిఫర్ అనడంలో తప్పేముంది? అని ప్రశ్నించారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ, సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టేవారిపై చంద్రబాబు ప్రభుత్వం ఇనుపపాదం మోపిందన్నారు. వక్రబుద్ధి, దుష్టబుద్ధి, సీవిపు మనస్తత్వంతో పోస్టింగులు పెట్టేవారు.వాటిని పెట్టింపేవారు కంగారు పడకూ గజగజ వణికి పోతున్నారన్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ లు పెడితే అరెస్ట్ చేస్తామ అంటూ జగన్ ప్రశ్నిస్తున్నారని, మీ చెల్లి పర్విత, మీ తల్లి విజయమ్మ, మీ బాబాయి కూతరు సునీత మీద వర్లా రవీంద్రా రెడ్డి ఏ బూతులు పెట్టారో ఆ బూతులు మీరు పెట్టండి, 24 గంటల్లో ప్రభుత్వం మిమ్మల్ని అరెస్ట్ చేస్తుందని అన్నారు.

బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) ఎంపిక
బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) ఎంపిక
ఆర్థిక ప్రతిపత్తి కోసం దరఖాస్తు
ఆర్థిక సంవత్సరం 2024-25
ఆర్థిక సంవత్సరం 2023-24 వరకు ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికలు
CIN: U65910AP2011PLC077666
పేరు: ఇసుక & సిమెంట్, ఎంపిక్రిటీ
పేరు: 15-11-2024
ఆర్థికేతర ఆస్తులు
ఆర్థిక సంస్థ తన వ్యాపార కార్యకలాపాలను నిర్వహించడానికి ఆర్థిక వనరులను సమీకరించడానికి ఆర్థిక ప్రతిపత్తిని కోరుతోంది
ఆర్థిక / తప్పనిసరి
ఆర్థిక సంవత్సరం 2023-24 వరకు ఆడిట్ చేయబడిన ఆర్థిక నివేదికలు
ఆర్థిక సంస్థ తన వ్యాపార కార్యకలాపాలను నిర్వహించడానికి ఆర్థిక వనరులను సమీకరించడానికి ఆర్థిక ప్రతిపత్తిని కోరుతోంది
ఆర్థిక / తప్పనిసరి
ఆర్థికేతర ఆస్తుల